
ప్రజాశక్తి
మంగళవారం 4 నవంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : మొంథా తుపాన్ ప్రభావాన్ని అరికట్టేందుకు సహాయక చర్యల్లో సమర్థత ప్రదర్శించినందుకు సిఎం చంద్రబాబు నాయుడు ద్వారా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న కమిషనర్ వై.ఓ నందన్ ను పలు విభాగాల అధికారులు అభినందించారు.కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ తుపాను సమయంలో నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది సమన్వయంతో విశేషంగా కృషి చేశారని తెలిపారు. వరద ముంపు ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నిరంతరం పర్యవేక్షించడంలో ప్రతి ఒక్క ఉద్యోగి పాత్ర అభినందనీయమని కమిషనర్ కొనియాడారు.


కమిషనర్‌ను సన్మానిస్తున్న అధికారులు

మైనింగ్ మాఫియా అడ్డగోలు దోపిడీ ..!

“అధికార తెలుగుదేశం పార్టీ మైనింగ్ వ్యవహారంలో రోజు రోజుకు అప్రతిష్టపాలవుతోంది..18 నెలలు దాటుతోన్న ఇప్పటి వరకు మైనింగ్ విషయంలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోలేదు..గత వైసిపి ప్రభుత్వంలో..జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన అనుచరులు తెల్లరాయిలో వేల కోట్లు దోచుకున్నారు.. ఇప్పటి ప్రభుత్వం తామేమి తక్కువ కాదంటూ ముందుకుపోతోంది...జిల్లా మీడియాలోనూ, ప్రజల్లో మైనింగ్ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. దీని నుంచి బయటపడడానికి ప్రయత్నాలు చేసింది...నెల్లూరు కేంద్రంలో అధికారపార్టీకి చెందిన నేతలు సైదాపురం మైనింగ్‌లో పెత్తనం సాగిస్తున్నారు. అనుమతి లేని మైనింగ్‌లో అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదు.. మైనింగ్, పోలీసు, ట్రాన్స్‌పోర్టు, రెవెన్యూ అధికారులు మద్దతుతో అధికారపార్టీనేతలు, ప్రజాప్రతినిధులు రాబందువుల్లా మారిపోయారు.. ధైర్యం చేసి ఒకవైపు సైదాపురం మైనింగ్ వైపు కన్నెత్తి చూడడం లేదు. టిడిపి పెద్దల సహకారంతో యథేచ్చగా అక్రమ పేలుళ్లు సాగుతోంది. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రజా ప్రతినిధులు ఇందుకు పూర్తి సహకారం ఇస్తున్నారనే ప్రచారం ఉంది. తాజాగా సైదాపురం సమీపంలోని కందలి గెలాక్సీ మైనింగ్‌లో అక్రమ పేలుళ్లలో ఓ కార్మికుడు దుర్మరణం చెందాడు.

- ◆అనుమతిలేని చోట పేలుళ్లు
- ◆కార్మికుడు దుర్మరణం
- ◆గుట్టుచప్పుడు కాకుండా రవాణా
- ◆ఎండిఎల్ పేరుతో సరిహద్దులు దాటవేత
- ◆అధికారుల లక్ష హస్తాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : సైదాపురంలో అక్రమ మైనింగ్‌కు అడ్డూఅదుపు లేకుండా పోతోంది.. ప్రభుత్వం చెబుతున్నా..కొందరు నాయకులు తమకు మైనింగ్‌కు సంబంధం లేదని ప్రకటిస్తున్నా అడ్డదారిలో మైనింగ్ జరిగిపోతూనే ఉంది. లీజు దారులు ఈ రోజు రేపు మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్నారు. సైదాపురం ఒకప్పుడు మైకాకు ప్రసిద్ధి..రెండేళ్లుగా తెల్లరాయితో మళ్లీ తెరమీదకు వచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సమయంలో ఒక్కసారిగా తెల్లరాయి బంగారంగా మారింది. టన్ను రెండు, మూడు నుంచి ఏకంగా రూ.20 నుంచి రూ.30 వేలకు చేరిన విషయం తెలిసిందే. అప్పటి వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు సిఎం కార్యాలయం వేదికగా అవినీతికి తెరతీశారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసులను చేతిలో పెట్టుకొని సైదాపురం నుంచి చైనాకు భారీగా తెల్లరాయి అమ్ముకున్నారు. సిఎం కార్యాలయం, మంత్రులు, ఎంఎల్ఎలు, నేతలు కలిసి అందిన కాడకు దోచుకున్నారనే ప్రచారం ఉంది.అప్పట్లో మైనింగ్ లీజ్ దారులను బెదిరించి తరిమేశారు. ప్రభుత్వ, ప్రయివేటు, పట్టా, భూమి ఎక్కడ కనిపిస్తే అక్కడ తవ్వకాలు చేశారు. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నారా లోకేష్ తాము అధికారంలోకి వస్తే అక్రమార్కులను వదిలేది లేదని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా మైనింగ్ వ్యవహారం తేలడం లేదు. మేజర్ మైనింగ్‌కు ఈ వ్యవహారం వెళ్లినా సైదాపురంలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు.


గెలాక్సీ మైన్‌లో పేలుళ్లకు మృతి చెందిన కార్మికుడు రమణయ్య (ఫైల్)

అడ్డగోలు..అడ్డదారిలో..!

వైసిపి ప్రభుత్వానికి, టిడిపికి పెద్దగా తేడా కనిపించడం లేదని సైదాపురం ప్రాంతంలోని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. 2024 . ఎన్నికల అనంతరం మైనింగ్ లీజ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. నూతనంగా చట్టం తీసుకొచ్చి సహజవనరులు దోపిడీ జరగకుండా చూస్తామంటూ చెప్పుకొంది. వైసిపి ప్రభుత్వంలో ఒరిజనల్ మైనింగ్ లీజ్‌దారులు పెద్ద ఎత్తున నష్టపోయారు. ప్రభుత్వం మారితే మా పరిస్థితి మారుతుందని ఆశపడ్డారు. ప్రభుత్వం బోర్డు మారింది తప్ప, పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చాక నెల్లూరుకు చెందిన కొందరు అధికారపార్టీ నేతలు సైదాపురం మైనింగ్‌లో దోపిడీ మొదలు పెట్టారు. మీడియా, ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని కొద్ది నెలల క్రితం మైనింగ్‌కు మేజర్ మైనింగ్‌ను కలిపి ఢిల్లీకి పంపారు. ఐబిఎం (ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్) వద్ద అనుమతులు తీసుకొని పనులు చేసుకోవాల్సి ఉంది. ఎక్కడా అనుమతులు తీసుకోలేదు. అధికారపార్టీ నేతలే ఒకే ఒక ముద్రతో యథేచ్ఛగా తెల్లరాయి కొల్లగొడుతున్నారు. మైనింగ్ ఆధారంగా పరిశ్రమ ఏర్పాటు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రయత్నాలు చేశారు. విమర్శలు రావడంతో వెనక్కి వెళ్లిపోయారు. లీజుదారులకు రెన్యూవల్ చేస్తారని భావించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనింగ్ లీజులు అధికారపార్టీ నేత ఒకరు ఎండిఎల్ (మినరల్ డీలర్ లైసెన్స్) తీసుకొని గతంలో తవ్వకాలు చేశామని, తమ వద్ద ఉన్న సరుకును అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వాలంటూ సైదాపురం నుంచి ప్రతి రోజూ చెన్నై తరలిపోతున్నాయి. మైనింగ్ అధికారులు ఈ విషయంలో నోరు మెదపడం లేదు. ఇదే కాకుండా లీజు కాలం చెల్లిన మైనింగ్‌లను కొందరు నేతలు అడ్డగోలుగా, అక్రమంగా మైనింగ్ చేస్తున్నారు. ఇక్కడ ప్రజా ప్రతినిధులు మాట్లాడడం లేదు. సోమవారం సైదాపురం సమీపంలోని కందలి గ్రామంలో గెలాక్సీ మైనింగ్‌లో అక్రమంగా బ్లాస్టింగ్ చేసినట్లు తెలిసింది. ఇక్కడ పనిచేసే రమణయ్య బండ రాళ్లు తగలడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కూలీ కోసం వెళ్లిన కార్మికుని కుటుంబం విలపిస్తుంది. 2024లో ఈ కంపెనీ లీజ్ ముగిసింది. అక్రమంగా మైనింగ్ జరుగుతోంది... నెల్లూరుకు చెందిన టిడిపి నేత ఒకరు దీనిని తీసుకొని ఇక్కడ అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తూ పెద్ద ఎత్తున రవాణా చేశారని తెలుస్తోంది. ఇక్కడ ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారి సైదాపురం, గూడూరు మైనింగ్ వైపు కన్నెత్తి చూడడం లేదు. 18 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం మైనింగ్ విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వం మైనింగ్‌పై దృష్టి పెట్టాల్సి ఉంది..

‘వెంకన్న’ బాటలోనే పయనిద్దాం..!

మాజీ రాజ్యసభ సభ్యులు పి. మధు

తప్రజాశక్తి-దగదర్తి

సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య బాటలోనే ప్రతి ఒక్క సిపిఎం కార్యకర్త పయనించాలని మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు అన్నారు. తొలుత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వంటేరు సుధాకర్ అధ్యక్షత వహించారు. నెల్లూరుజిల్లా దగదర్తి మండలంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో జక్కా వెంకయ్య జయంతి, కామ్రేడ్ గోపసాని వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినంత గొప్ప పని అని కొనియాడారు. రక్తదానం చేసే ప్రతి ఒక్కరికీ చేతులు జోడించి దండం పెడుతున్నానన్నారు. ప్రమాదాల్లో జరిగినప్పుడు రక్తం అందక చచ్చిపోయేటప్పుడు రక్తాన్ని ఇచ్చి వారి ప్రాణాలు కాపాడుతారని తెలిపారు. దానికోసమే రక్తదానం చేయడం అంటే ఒక పెద్ద యజ్ఞమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఇంకెన్నో చేపట్టాలన్నారు. అంతేగాక పాఠశాలపై దృష్టి పెట్టి అక్కడ కూడా మన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు మాట్లాడుతూ జక్కా వెంకయ్య రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. దగదర్తి లో రైతులు సంతోషంగా ఉన్నారంటే ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యేగా అయిన సందర్భంగా దగదర్తి, మంగమూరు కాలువ కోసం ఆయన ఎంతో కష్టపడ్డారన్నారు. మిత్రపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులతో గట్టిగా మాట్లాడి దగదర్తి, ముంగమూరు కాలువ పనులను ప్రారంభించారు. దగదర్తి, మంగమూరు కాలువపై సుమారు 23 చెరువులకు నీరు అందిస్తున్నారన్నారు. ప్రజల కష్టాలు వచ్చాయంటే ముందుండి వారు సమస్యలను పరిష్కరించే వారన్నారు. అటువంటి నాయ కుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.


రక్తదానం చేస్తున్న వారిని అభినందిస్తున్న పి. మధు

కామ్రేడ్ గోపసాని వెంకటేశ్వర్లు జక్కా వెంకయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన వెంట నడిచి భూ పోరాటాలు ఉద్యమాలు చేపట్టిన నాయకుడని అన్నారు. మండలంలో కొన్ని గ్రామాల ప్రజలకు భూమిలేని ప్రజలకు భూ పంపిణీ ద్వారా భూమిని అందించారన్నారు. పేదల పక్షాన పోరాడిన గొప్పనాయకుడన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలగురునాథం, నాయకులు గోపసాని రమేష్, విజయ్ కుమార్, విద్యా చరణ్, బ్లడ్ బ్యాంక్ సభ్యులు, యుటిఎఫ్ సభ్యులు, చల్లా మాల్యాద్రి, పెరికల మాల్యాద్రి అన్ని గ్రామాల సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

‘వెంకన్న’ స్ఫూర్తితో ఐక్య పోరటాలు

సిపిఎం జిల్లా కార్యర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఐక్యపోరాటాల ద్వారా ప్రజా ఉద్యమాలు చేయడం ద్వారానే జక్కా వెంకయ్య ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. సోమవారం తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలో జక్కా వెంకయ్య భవనం ప్రారంభోత్సవం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ సిపిఎం జెండా ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ శిలాఫలకాని ఆవిష్కరించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుబోయిన రాజాలు జక్కా వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య అధ్యక్షతన ప్రారంభోత్సవ సభలో స మూలం రమేష్ మాట్లాడుతూ జక్కా వెంకయ్య గారి ఆశయ సాధనం మనందరం కలిసి పనిచేయాలని తెలిపారు. వెంకన్నపాలెం శాఖ కార్యదర్శి చింతా రామసుబ్బయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి, శివ, మనోహర్, ఆకుల రఘు, మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య, మహిళా సంఘం మండల కార్యదర్శి కందిపాటి రమణమ్మ, అజ్మ, చిన్నబ్బయ్య, ప్రభావతమ్మ, స్రవంతి కుమార్, జెండా లెనిన్, నక్కల శ్రీనివాసులు, నక్కల సుబ్బారావు పాల్గొనా్రను. ఈ సందర్భంగా 400 మందికి అన్నదానం చేశారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో కొత్తూరు బాబా నగర్ ప్రాంతంలోని ఆక్రమణలను తొలగించారు. ట్రంకు రోడ్డు ప్రాంతంలోని లక్కీ షాపింగ్ మాల్ రోడ్డును ఆక్రమించి చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగించారు. రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

ధ్వజస్తంభం ప్రతిష్ట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం నరు కూరు గ్రామంలోని పురాతన శ్రీ కాశి విశ్వేశ్వర ప్రసూనాంబ శివాలయం లో సోమవారం ఆగమ పండితుల ద్వారా ధ్వజస్తంభం పు నః ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి ఎంఎల్ఎ సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యా రు. ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించారు. ఆ లయ అర్చకులు ఎమ్మెల్యే చంద్ర మోహన్ రెడ్డినిని ఆశీ ర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎ నాయకులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు


నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ మాగుంట లేఔట్, డి మార్ట్ పరిసర ప్రాంతాలలో పలు భవనాల అసెస్మెంట్లను పరిశీలించారు. భవనాలకు సంబంధించిన అసెస్మెంట్లకు సంబంధించి కొలతలు వేసి పరిశీలించారు. డివిజన్ ఆస్తులకు తప్పనిసరిగా అసెస్మెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి ఆయా స్థలాలలో హెచ్చరిక బోర్డులను పెట్టించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి రాపూరు : మండలంలోని సిద్ధవరం గ్రామ జాతీయ రహదారి వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. తిరుపతి నుంచి శ్రీశైలం వెళ్తున్న కారు సిద్ధవరం కి చెందిన మాతంగి వెంకటేష్ మరియు మరో వ్యక్తి రోడ్డు పక్కన బైక్ ఆపి ఉండగా కారు అతివేగంతో అదుపుతప్పి పక్కనున్న బైకును ఢీకొట్టడంతో మాతంగి వెంకటేష్ దుర్మరణం చెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యూరియా పంపిణీ

తోటపల్లిగూడూరు : రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికి యూరియా అందజేస్తామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఛైర్పర్సన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు సొసైటీలో సోమవారం యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) ఈదూరు వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, మాజీ ఛైర్పర్సన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబిరెడ్డి) పాల్గొన్నారు. సురేష్ రెడ్డి మాట్లాడారు. టిడిపి నాయకులు మన్నెం జితేంద్ర గౌడ్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.మండలం కోవెరపాలెం గ్రామ పంచాయతీలో సోమవారం యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకులు ముత్యాలు శ్రీనివాసులు పాల్గొన్నారు.


తోటపల్లి గూడూరులో...

ఉలవపాడు రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఏడు రైతు భరోసా కేంద్రాలలో140 టన్నుల యూరియా అందుబాటులో విజయ్ కుమార్ తెలిపారు. వి.హెచ్.ఏ, మసూద్ బాషా ఉన్నారు.

వైసిపి ఆధ్వర్యాన కోటి సంతకాలు

తోటపల్లిగూడూరు : మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపడుతున్న కోటి సంతకాలతో ప్రజల్లో చైతన్యం కూటమి ప్రభుత్వం గుండెల్లో గుబులు పుడుతోందని మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం తోటపల్లిగూడూరు మండలంలో వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టింది. కాకాణి మాట్లాడారు.మండల వైసిపి అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటీ సభ్యులు మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, చిరంజీవి గౌడ్, ఆకుల మధుసూదన్ గౌడ్, తలమంచి సురేంద్రబా బు, ఇసనాక రమేష్ రెడ్డి ఉన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-నెల్లూరు : అర్జీదారులు సంతృప్తి చెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు,డిఆర్ఒ విజయ కుమార్, జడ్పి సిఇవో మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పిడి గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లా డుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరిం చాలన్నారు. .


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

మెడికల్ కాలేజీ ప్రయివేటీకరణ సరికాదు

కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని పలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటిపారం చేస్తూ నిర్ణయం తీసుకోవడం దారుణమని, ప్రభుత్వ ఆలోచన తక్షణమే విరమించుకోవాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం.సునీల్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నవీన్. హర్ష పాల్గొన్నారు

ఎస్పి కార్యాలయంలో...

నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో బాధితుల నుంచి 202 ఫిర్యాదులు స్వీకరించామని, పోలీసు శాఖ సిబ్బంది బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదలన్నింటిపై చట్ట ప్రకారం విచారణ నిర్వహించి న్యాయం చేస్తామని బాధితులకు ఎస్పి డాక్టరు అజిత వేజెండ్ల భరోసా ఇచ్చారు.

కమిషనర్ కార్యాలయంలో..


ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ వై.ఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపై చేరకుండా డ్రైన్ కాలువల నిర్మాణం, మరమ్మత్తు పనులను అన్ని డివిజన్లలో చేపడుతున్నామని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాధరావు, మేనేజర్ రాజేశ్వరి ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుడ్లూరు లోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 8 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి సోమవారం తెలిపారు సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

కందుకూరును ‘ప్రకాశం’లో కలపాలి : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని కోరుతూ సోమవారం వైసిపి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ హిమ వంశీకి వినతిపత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కలిశారు. నియోజకవర్గంలో రామాయపట్నం పోర్టు ఉన్నందున నెల్లూరు జిల్లాలో ఉంచాలా? ప్రకాశంలో కలపాలనా? అనే చర్చ జరుగు తున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీనివల్ల ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయన్నారు. గత మాదిరిగానే కందుకూరుని ప్రకాశం జిల్లాలో కలిపి ప్రజలకు మేలు చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు వెంటనే కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలపాలని అన్నారు. ఈ విషయంపై అప్పటి స్థానిక వైసిపి ఎంఎల్ఏగా ఉన్న మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు అందరూ ప్రకాశం జిల్లాలోని కందుకూరును ఉంచాలని రాతపూర్వకంగా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ఆదేశాల మేరకు ఈ వినతి పత్రం అందిస్తున్నామని ఆపార్టీ నాయకులు తెలిపారు. జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ సహాయ కార్యదర్శి గణేషం.గంగిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, మండల అధ్యక్షులు ఈదర రమేష్, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీమల వెంకటరాజా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు ఉన్నారు.


సబ్ కలెక్టర్ హిమవంశీకి వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

‘ప్రకాశం’లో వర్క్‌షాపు

ప్రజాశక్తి- కందుకూరు : సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎపి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో వారం రోజులపాటు పి.సి.బి డిజైన్ అండ్ ఫాబ్రికేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఈ.సి.ఈ ,ఈ.ఈ.ఈ రెండో సంవత్సరం విద్యార్థులు పాల్గొని ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల రూపకల్పన, తయారీ పద్ధతులు, సర్క్యూట్ అనాలిసిస్ వంటి అంశాలను ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు. ఇన్‌స్ట్రక్టర్ రుబీనా, కళాశాల వర్క్ షాప్ కో ఆర్డినేటర్ మస్తాన్ వలి, మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆవిష్కరణాత్మక సర్క్యూట్‌లు రూపొందించి ప్రాక్టికల్ నైపుణ్యాన్ని పెంపొం దించు కున్నారు. కళాశాల సెమినార్ హాల్లో జరిగిన వాలెడిక్టరీ కార్యక్రమంలో కళాశాల కారెస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లా డుతూ భవిష్యత్తులో కోర్ బ్రాంచ్ విద్యార్థులకు దేశవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఉద్యోగావకాశాలు వస్తున్నాయని, విద్యార్థులు ఆ అవకాశాలకు సన్నద్ధమయ్యేలా చేయడమే ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కొత్త ఆలోచనలతో పి.సి.బిలు రూపొందించడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరిం చుకోవడంతో పాటు దేశాభివద్ధికి తోడ్పడాలని సూచించారు ముగింపు సందర్భంగా డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మరియు డా. రవి కుమార్ కలిసి ఇన్‌స్ట్రక్టర్ రుబీనాను సన్మానించారు. ఈ.సి.ఈ హెడ్ డా. గద్దె సురేష్, ఈ.ఈ.ఈ. హెడ్ డా. మీరా షరీఫ్, మస్తాన్ వలి, రామకోటేశ్వరరావు ఉన్నారు.


మాట్లాడుతున్న కంచర్ల విజయ్ శ్రీనివాస్

డివైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా బి.నరసింహ ఎం.వి.రమణ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న డివైఎఫ్ఐ జిల్లా 21వ మహాసభలు సోమవారంతో ముగిశాయి. గడిచిన రెండు రోజులుగా నగరంలో నిర్వహించిన డివైఎఫ్ఐ జిల్లా మహాసభలల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, గడిచిన ఎన్నికల ప్రచార సభల్లో కూటమి ప్రభుత్వ నాయకులు యువతకు చేసిన హామీలను అమలు కోసం నిర్వహించాల్సిన పోరాటాలు, ఉద్యమాలకు సంబంధించిన భవిష్యత్తు కర్తవ్యాలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించారు.

మహాసభల చివరి రోజు 21 మందితో డివైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నికైనట్లు మహాసభ నిర్వాహక అధ్యక్ష కార్యవర్గం ప్రకటించింది. డివై ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బి. నరసింహ, యంవి రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అఫిసు బేరర్స్ గా టి. జగదీష్, జి.చైతన్య,పి. నరసింహ,జి. సురేష్, జి. ఓంకార్ జిల్లా కమిటీ సభ్యులుగా ఆర్. శేఖర్,ఎస్‌కె. బాబు, ఎస్. రాజేష్, పి.శశి, డి.రాజా, జె. బాపనయ్య, ఎస్‌కె. మహమ్మద్, సతీష్, సుజన్, పెంచలయ్య, మనోజ్ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు బి. పి. నరసింహ, యంవి రమణలు మాట్లాడుతూ జిల్లాలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం నిర్వహి స్తామన్నారు. రాష్ట్ర ఓటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భతి 3000 ఇవ్వాలని, స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగావకాశాలు కల్పించాలని తీర్మానాలు చేసినట్లు తెలిపారు.


డివైవెఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు బి నరసింహ ఎంవి రమణ

వాటర్ ప్లాంటుకు మరమ్మతులు చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని బుజబుజనెల్లూరు ప్రాంతానికి చెందిన వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తుల నిర్వహించి ఆ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చాలనిసిపిఎం రూరల్ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాసమస్యలకు పరిష్కార వేదిక కార్యక్రమంలో సిపిఎం 25వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌ను కలిసి ప్రజల సమస్యను వివరించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సమస్యపై ఇప్పటికే పలు మార్లు జిల్లా అధికారులను కలిసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాలని వినతిపత్రాలు అందజేశామన్నారు. స్పందన లేకపోవడంతో మళ్లీ కలిసి వివరించామన్నారు. ఇప్పటికైనా ఆ సమస్యపై దృష్టి సారించాలని కోరారు. సిపిఎం నాయకులు ఆలూరు తిరుపాలు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యుడు నందిపాటి మాల కొండయ్య, కె. కష్ణమూర్తి, డి. వెంకటేశ్వర్లు,టి. శ్రీనివాసులు, టి. రవి. సురేంద్ర.ఈశ్వరయ్య ఎస్ కే రఫీ . తదితరులు పాల్గొన్నారు.


అర్జీ అందజేస్తున్న సిపిఎం రూరల్ నేతలు

కమిషనర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : మొంథా తుపాన్ కారణంగా మున్సిపాలిటీ పరిధిలో కురిసిన భారీ వర్షాల సమయం లో బాధ్యతగా పనిచేసిన కందుకూరు మునిసిపల్ కమీషనర్ అనూషకు సిఎం నారా చంద్ర నాయుడు చేతుల మీదగా పురస్కారం అందుకున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ అనూషని పలువురు కలిసి అభినందించారు.

ఛార్జింగ్ స్టేషన్లలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్ర ప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు మేరకు జిల్లాలో పలు ప్రాంతాలల్లో ఉన్న పబ్లిక్ ఈవి ఛార్జింగ్ స్టేషన్లను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈవి చార్జింగ్ స్టేషన్లలో వినియోగదారులకు ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. జిల్లా ఈవి ఛార్జింగ్ స్టేషన్ల నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్స్ శ్రీనివాసులు రెడ్డి, వెంకట స్వామి ఉన్నారు.



మైపాడు బీచ్ మూసివేత..

- ఎస్ఐ నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మొంథా తుపాను ప్రభావంతో సముద్రంలో ఏర్పడిన గుంతల కారణంగా యాత్రికుల భద్రత దృష్ట్యా మైపాడు సముద్ర తీరాన్ని తాత్కాలికంగా మూసి వేస్తున్నట్లు ఇందుకూరుపేట ఎస్ఐ నాగార్జున రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావంతో సముద్రంలో ఏర్పడిన గుంతల కారణంగా స్నానానికి వెళ్లే యాత్రికులకు ఆదివారం ప్రమాదం జరగడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మైపాడు బీచ్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు, యాత్రికులు మైపాడు బీచ్‌కు తదుపరి ఆదేశాల వరకు రావొద్దని ఆయన కోరారు. కార్తీక మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో సముద్ర స్నానానికి వచ్చే అవకాశం ఉందని, తీరంలో ఏర్పడిన గుంతల ద్వారా యాత్రికులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. తాము తదుపరి ఆదేశాలు ఇచ్చేంతవరకు సందర్శకులకు మైపాడు బీచ్‌లో ప్రవేశం నిషేధమన్నారు.

విద్యార్థులకు నైపుణ్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కిల్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని సోమవారం ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనంతలక్ష్మి ఆదేశంతో ఇన్‌ఛార్జ్ మాధవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బ్యూటీ, వెల్నెస్, రిటైల్ ట్రేడ్లకు సంబంధించిన స్కిల్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో మాధవరావు మాట్లాడుతూ సమగ్ర శిక్ష నిర్వహించిన స్కిల్ కాంపిటీషన్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు చాలా చక్కగా స్కిల్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఒకేషనల్ ట్రైనర్స్ అయిన గొల్లపాటి ఎజ్రా, నాగం వెంకటేశ్వర్లు విద్యార్థులకు ఈ స్కిల్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం మాధవరావు, తెలుగు ఉపాధ్యాయులు కె.మధుసూదన శాస్త్రీ, నాగరాజ, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు షబీనా, ఒకేషనల్ ట్రైనర్ గోలపాటి ఎజ్రా, నాగం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చికెన్ వ్యర్థాల అక్రమ రవాణాపై చర్యలు

ప్రజాశక్తి కోవూరు : సోమవారం తెల్లవారుజామున జాతీయ రహదారి సాయిబాబా గుడి సమీపంలో కోవూరు సిఐ వి.సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ బదిర్ బాషా, హెడ్ కానిస్టేబుల్ రషీద్, పోలీసులు అచ్చిరాజు, హెూంగార్డు వెంకటేశ్వర్లు చికెన్ వ్యర్థాలను తీసుకెళ్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అనంతరం ఆ వాహనాన్ని పెన్నా నది పరివాహక ప్రాంతానికి తరలించి వ్యర్థాలను పూడ్చివేశారు. వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి కోవూరు : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను సోమవారం కోవూరులోని జెబిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో నిర్వహించారు. కోవూరు, విడవలూరు, కొడవలూరు, బుచ్చి, ఇందుకూరుపేట మండలాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంఇఓ-2 వై.వెంకటలక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బార్నికర్ గౌస్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి కోవూరు : కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని చౌదరి పెట్రోల్ బంక్, రిలయన్స్ పెట్రోల్ బంక్‌లలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికల్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను సోమవారం ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి పరిశీలించారు. ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మధుసూదన రెడ్డి పాల్గొన్నారు.

ఆధార్ సీడింగ్ వేగవంతం

ప్రజాశక్తి కోవూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కార్మికుల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం సీడింగ్ ఇంకా పూర్తికాకపోవడంతో, మిగిలిన వాటిని అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ శ్రీహరిరెడ్డి ద్వారా సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కోవూరు మండల పరిషత్ కార్యాలయంలో ద్వారా, హౌసింగ్ విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జ్ ఎఇ దిలీప్ కుమార్, సాధిక్ పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ



ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేయొద్దని సోమవారం బోగోలు వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్‌పిటిసి కీర్తన, పల్లి సుబ్బారావు, మద్దిబోయిన పద్మమ్మ, జిల్లా నాయకులు మేకల శ్రీను, సీనియర్ నాయకులు పల్లి అంకులయ్య, మల్లారెడ్డి, ఎస్ నందన్ రాజ్, రాయి వినోద్ యాదవ్, తోటపల్లి సాగర్, నవాజ్, బంధ్య సురేష్ గౌడ్, పావయ్య, సల్మాన్ రాజ్, వరుణ్, సురేష్, కళ్యాణ్, శరత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌టి, ఎస్‌సి విద్యార్థులకు మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ వైద్యశాలను ప్రయివేటీకరణ చేయొద్దని పట్టణ వైసిపి నాయకులు షేక్.దస్తగిరి అహ్మద్ డిమాండ్ చేశారు.స్థానిక బిసి కాలనీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో గోగుల రామయ్య బికారి సాహెబ్ పెంచలయ్య ఎంఎ సలీం షేక్ షంషీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలిరూరల్ తుమ్మలపెంట గ్రామంలోని రామచంద్రపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో సోమవారం మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మండల కన్వీనర్ వాయల తిరుపతయ్య ఆధ్వర్యంలో వైసిపి నాయకుల సారథ్యంలో ఈ కార్యక్రమం జయప్రదంగా సాగింది.

పోరాట యోధుడు 'జక్కా వెంకయ్య'



కావలిలో..

ప్రజాశక్తి-కావలి

సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి జక్కా వెంకయ్య 95వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక శివరామ సుబ్బయ్య భవన్ (సిపిఎం కార్యాలయం)లో ఆయన చిత్రపటానికి ఎస్.వెంకయ్య పి.తిరుపాలు పూలమాలలు వేశారు. అనంతరం ఘనంగా కార్యకర్తలు పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి. పెంచలయ్య మాట్లాడుతూ సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక వేగుచుక్క అని కొనియాడారు. భూస్వామ్య రాజకీయాలు, పెత్తందారులు రాజ్యమేలుతున్న తరుణంలో పేదల కోసం తానున్నానంటూ సింహపురి గడ్డపై ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నడిపారన్నారు. ఈ జిల్లాలో చెరువు లోతట్టు, బంజరు భూములు పదివేల ఎకరాలు పేదలకు దక్కేటట్లు కృషి చేశారన్నారు. అంతేకాకుండా అల్లూరు నుంచి రెండు సార్లు ఎంఎల్ఏగా గెలుపొంది, ఈ జిల్లాలో సాగునీరు, తాగునీరు, పేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు వచ్చేందుకు కృషి చేశారన్నారు. ముఖ్యంగా జిల్లాలో సిపిఎం నిర్మాణం కోసం ఎంతోకృషి చేసి, కార్యకర్తలను నిలబెట్టారన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బి.కృష్ణయ్య, వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, కార్యకర్తలున్నారు.



దుత్తలూరులో..

ప్రజాశక్తి-దుత్తలూరు : మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా జక్కా వెంకయ్య 90వ జయంతి వేడుకలను సోమవారం సింహాద్రి మల్లికార్జున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కర్షకులు, కార్మికుల కోసం జక్కా వెంకయ్య చేసిన పోరాటాలను, త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలున్నారు.



నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 30వ డివిజన్ పరిధిలోని కొత్తూరు, శ్రామిక నగర్ ప్రాంతంలోని ఆటో స్టాండ్‌లో జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పేదల పెన్నిధి జక్కా వెంకయ్య 95వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆటో కార్మికులు, మల్లయ్య గుంట ప్రాంతం ఐద్వా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు శ్రామిక నగర్ ఆటో కార్యదర్శి ఐద్వా నాయకురాలు రాజేశ్వరమ్మ ఆటో కార్మికులు ఐద్వా కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసమస్యలపై రైతుసంఘం ధర్నా



మాట్లాడుతున్న మూలి వెంగయ్య

ప్రజాశక్తి-మర్రిపాడు

భూసమస్యలపై తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల కన్నా మర్రిపాడు మండలంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన చుక్కల భూములు రిజిస్ట్రేషన్ చేసి చేతులు మారినా తీసివేశారన్నారు. అనేక పోరాటాల వల్ల కొంత చుక్కల భూమిని కంప్యూటర్ అడంగల్‌లో నమోదు చేశారని తెలిపారు. ఎక్కువభాగం భూములను ప్రభుత్వం వద్ద ఉంచుకుని, సెటిల్మెంట్ భూములను రద్దు చేసి ప్రభుత్వ భూమిగా మార్చి పట్టాలు ఇవ్వాలన్నారని తెలిపారు. కొంతమందికి పాత్రతో పట్టాలు మంజూరు చేసిందని, భూమిలేని వారు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారి పేరున సాగు రాలేదన్నారు. అర్హులైన వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. మండలంలో అనేక భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పని జరగక నిరుత్సాహంతో ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో విడుతల వారీగా ఇచ్చిన భూములను అనేకమందికి రికార్డుల్లో నమోదు చేయక హద్దులు చూపించక ఆఫీసుల చుట్టూ రైతులు తిరుగుతుంటే డి రిజిస్టర్, రికార్డులు లేవనడం ఎంతవరకు సమంజసమన్నారు. భూమి లేని పేదలు ఎన్నోఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న రికార్డు నవీదేమ సాగు రాక ఇబ్బందులు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యాలయాలకు రాకుండా, రికార్డులు చూసుకోకుండా ఉంటే హక్కులు కలిగినకూ భూములను ఎప్పుడు ఎవరి పేరుపై మారుస్తారోనని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి రికార్డులను సరి చేసి సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో ధర్నాను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎడిడి రహంతుల్లా, రైతుసంఘం మండల కార్యదర్శి బొల్లపల్లి సుధాకర్, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా మండల నాయకురాలు శ్యామలమ్మ, రైతు సంఘం నాయకులు గంగినేని తిరుపతి, భవికా సంఘం మండల అధ్యక్షులు జాన్సన్, నందవరం సిపిఎం సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్, మల్లవరపు రామ్మోహన్, మాదాల సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

- జెసికి సిపిఎం నాయకుల వినతి



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు రూరల్ మండలం గొల్లకందుకూరు గ్రామంలో చెన్నచెరువు కింద ఉన్న రెండు పారుదల కాలువలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జెసిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల నాయకులు బద్దిపూడి వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ చెరువు కింద 2పంట కాలవల ద్వారా సుమారు 100 మంది రైతులు 300 ఎకరాలలో వరి పంటను 2కార్లు పండించుకుని జీవిస్తుంటారని, అయితే గ్రామంలోని కొంతమంది పారుదల కాలవలను ఆక్రమించి కాలవలలో కూడా పైరు పెడుతుండడంతో క్రింది రైతులకు నీళ సరిగ్గా పారక పైర్లు పండించుకునే పరిస్థితులు లేకుండా పోయిందని, అలాగే కొంతమందికి వూటనీరు ఈ కాలువల ద్వారా పోకపోవడం వల్ల తమ పైర్లు పాచిపోతున్నాయని తెలిపారు. కాబట్టి కాలువలు ఆక్రమించిన వారిని వెంటనే తొలగించి నీటిపారుదల సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, గొల్ల కందుకూరు రైతులు ఇండ్ల శివయ్య, గుడి మస్తానయ్య, వీ కాంతమ్మ, యు విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానం ఏర్పాటు చేయాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలం లోని అప్పారావు పాలెం గ్రామం దళిత వర్గాలైన హరిజనులు అరుంధతీయులకు శ్మశానం లేకుండానే తమ జీవితాలు కొనసాగుతున్నాయని ఇకపై రాబోయే తరాలకు తమకు ఈ దుర్భర పరిస్థితి ఉండకూడదని శ్మశానాన్ని ఏర్పాటు చేయాలని గ్రామంలో దళిత వర్గాలు ఆత్మకూరు సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ బి.పావనికి వినతిపత్రం సమర్పించారు. మరణించిన తర్వాత అంతిమ సంస్కారాలు హిందూ సాంప్రదాయంలో పవిత్రంగా కొనసాగుతాయని అటువంటి అంతిమ సంస్కారాలకు చోటు లేకపోవడం బాధాకరంగా ఉందని ఈ మధ్యకాలంలో తుపాను సమయంలో మరణించిన వారి దేహాలను ప్రవహించే పెన్నానదిలో పారవేయడం అత్యంత బాధాకరమైన విషయంగా సిపిఎం రూరల్ కమిటీ బాధ్యులు గంటా లక్ష్మీపతి, పెంచలయ్య, లక్కు ప్రసాద్ దళితులు ఆర్‌డిఒను కలిసిన వారిలో ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రామకృష్ణ నగర్ 14వ వార్డులో సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్‌డిపిఐ నియోజకవర్గం అధ్యక్షులు షేక్.మహబూబ్ బాషా సోమవారం కమిషనర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణ నగర్‌లో రోడ్డుకు ఇరువైపుల గడ్డి పేరుకుపోవడంతో పాముల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాయబ్‌రసూల్, కరిముల్లా పాల్గొన్నారు.

విపిఆర్ మొబైల్ నేత్ర వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని రామాపురంలో సోమవారం నియోజకవర్గ నాయకుల సమక్షంలో వేలాదిమంది జన సమూహ నడుమ విపిఆర్ ఫౌండేషన్ అధినేతలు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చేతుల మీదుగా విపిఆర్ నేత్ర మొబైల్ వాహనాన్ని ప్రారంభించారు. అంతకుముందు స్థానిక మండల నాయకులు ఎంపి, ఎంఎల్ఎలను గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. తరువాత టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో విపిఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. తాను ఏ కార్యక్రమం మొదలుపెట్టినా ఉదయగిరి నుండే ప్రారంభిస్తానని అందులో భాగంగా ఈరోజు విపిఆర్ మొబైల్ నేత్రవాహనాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. గతంలో ఈ నియోజకవర్గంలో ఆలయ ప్రారంభోత్సవానికి వచ్చిన తనను ఒక పెద్దాయన కంటి చూపు సరిగా లేదని చెప్పారని అప్పుడు తనమతిలో విలువైన కంటి చూపు ప్రజలకు అందించాలని నిర్ణయించుకుని అందుకనుగుణంగా డాక్టర్ కృష్ణప్రసాద్ సూచనల మేరకు మొబైల్ వాహనాన్ని జర్మనీ టెక్నాలజీతో అత్యాధునిక వైద్య పరికరాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఈ పథకాన్ని మొదటగా కోవూరు నియోజకవర్గం నుండి ప్రారంభించాలని అనుకున్నప్పటికీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరిక మేరకు ఉదయగిరి నియోజకవర్గం రామాపురం నుండి ప్రారంభించామన్నారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విపిఆర్ నేత్ర



పథకాన్ని ఉదయగిరి నుంచి ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులకు ఉదయగిరి అంటే అమితమైన ప్రేమ అని ఆయన సేవా దాతృత్వం మరువరానిది అని ఇప్పటికే నియోజకవర్గంలో 36మినరల్ వాటర్‌ప్లాంట్లు వికలాంగులకు 156 ట్రై సైకిల్ పంపిణీ చేశారని రాబోవు రోజుల్లో ఎంపి వేమిరెడ్డితో కలసి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబు యాదవ్, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు మన్నేటి వెంకటరెడ్డి, జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులుముజ్జే లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్‌ఛార్జ్ నాదెళ్ళ రాజా, సీనియర్ నాయకులు గొడుగులూరి మాలకొండ్రాయుడు, మూలే వీరారెడ్డి, సర్పంచ్ పెంచలమ్మ, క్లస్టర్ ఇన్‌ఛార్జి పోక మహేష్, పోద మాధవ, సొసైటీ చైర్మన్ గుర్రం గోపి, డైరెక్టర్ మానం కొండలరావు, టెలికాం అడ్వైజరీ డైరెక్టర్ తాటికొండ అనూష తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీతో యూరియా ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం : రైతులకు యూరియా, విత్తనాలు సబ్సిడీ ద్వారా రైతు భరోసా కేంద్రాల్లో ఇవ్వాలని కోరుతూ సిపిఎం అనంతసాగరం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ అనంతసాగరం మండలంలో పెద్దకారు సాగుచేసేందుకు రైతులు సిద్ధమైన్నారని ప్రస్తుతం వ్యవసాయ పనులు కూడా ప్రారంభించార న్నారు. ఇప్పుడు రైతులకు యూరియా, విత్తనాలు అవసరం ఉందని వాటిని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతు భరోసా కేంద్రాల్లో ఇవ్వాలన్నారు. అలాగే కార్డుల ద్వారా యూరియా ఇచ్చే పద్ధతిలో కౌలురైతు ఇబ్బందులు పడుతు న్నారని కౌలు రైతులకు యూరియా దొరకడం లేదన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కారుకు వరిపంట ఎక్కువగా సాగుచేస్తారని కావున ప్రతిరైతుకు యూరియా సరిపడినంగా అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, సత్తార్, పార్టీ సభ్యులు కొండయ్య, గౌస్‌బాషా, ఫక్రూసా, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

అన్న క్యాంటీన్‌లో అక్రమాలు

ప్రజాశక్తి-కావలి : అన్న క్యాంటీన్‌లో అక్రమాలను అరికట్టాలని, నాణ్యమైన భోజనం పెట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కావలి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 150 అన్న క్యాంటీన్‌లు పెట్టి పేద వర్గాలకు పల్లెల నుండి పట్టణాలకు వచ్చే వారికి నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పెట్టిన అన్న క్యాంటీన్‌లు అక్రమాలకు నిలయంగా మారిందన్నారు.ప్రభుత్వం పర్యవేక్షించి రుచికరమైన భోజనం అందించాలని కోరారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, టంగుటూరి మణి, జెడ్డా వాసు, లక్ష్మి నర్సు, నక్కా జక్కరయ్య పాల్గొన్నారు.

పర్యవేక్షణ వైఫల్యంతో మరణాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : మైపాడు బీచ్‌లో సముద్ర స్నానాలు ఆచరిస్తున్న పర్యాటకులు పలువురు మరణించడం పోలీసుల వైఫల్యమేనని, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షాన్‌వాజ్ ఆరోపించారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. పర్యాటకులు సముద్ర స్నానాలను ఆచరించేందుకు, బీచ్‌ను సందర్శించేందుకు తరచూ మైపాడుకు వెళుతుంటారని తెలిపారు. ప్రతివారం సెలవు దినమైన ఆదివారం బీచ్‌ను సందర్శించి స్నానాలు చేస్తుంటారని తెలిపారు. ఆ మేరకు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

సిఐటియు కార్యాలయం ప్రారంభం



ప్రజాశక్తి-కొడవలూరు : సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య జయంతి సందర్భంగా సోమవారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో డాక్టర్ బాబురావు నూతనంగా నిర్మించిన సిఐటియు కార్యాలయాన్ని ప్రారంభించారు. తొలుత జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకుడు గోనె దయాకర్ మాట్లాడుతూ అందరి సహకారంతో సిఐటియు కార్యాలయాన్ని నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో కార్మికుల సంఖ్య పెరుగుతుందని కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవటానికి కార్మికులకు ఎల్లవేళలా సిఐటియు కార్యాలయంలో నాయకులు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్మిక హక్కుల కోసం సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహ మాట్లాడుతూ సిఐటియు కార్యాలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన నార్త్ రాజుపాలెం వ్యాపారస్తులకు ఆటో కార్మికులకు ముఠా కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్, మహబూబ్ బాషా, సిపిఎం నాయకులు విడవలూరు దేవదానం, సురేషు, వెంకయ్య, బాలకృష్ణ, విజయమ్మ, దేవ కుమారి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలం పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-జలదంకి : టిడిపి మండల ఎస్‌సిసెల్ నాయకులు వేల్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం అన్నవరం అరుంధతీయకాలనీలో ఆర్ఒ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు స్థలం పరిశీలన చేశారు. గత కొన్నేళ్లుగా అన్నవరంలో కిడ్నీ బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఈ ప్రాంతంలోని నీళ్లల్లో ఫ్లోరైడ్ అధికంగా ఉండడం వల్ల ప్రజలు కిడ్నీ బాధితులుగా పెరుగుతున్నారని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. దాంతో స్థానికులు ఈ విషయాన్ని గత పాలకులకు తెలియపరిచిన పట్టించుకున్న దాఖలాలు లేవని, దాంతో విషయం తెలుసుకున్న ఎస్‌సిసెల్ నాయకులు వేణుగోపాల్ ఈ విషయం గురించి ఈ నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎంఎల్ఎ తన ప్రత్యేక నిధులతో స్పెషల్ నిధులతో ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. ఈ క్రమంలో ప్లాంట్ ఏర్పాటు కోసం వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం రైతుసంఘం అధ్యక్షులు, చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేవతి, విఆర్ఒ మనోహర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేంద్ర, స్థానిక నాయకులు వేమిరెడ్డి మాలకొండారెడ్డి, పూనూరు మహేంద్ర రెడ్డి, గోచిపాతల వెంకట కృష్ణయ్య, తదితరులు స్థల పరిశీలన చేశారు. త్వరలో ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సహకారంతో ఏర్పాటు చేస్తామన్నారు.

తమ్మిరెడ్డిని కలిసిన జనసేన నేత



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట మండల జనసేన అధ్యక్షులు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎపి ఎంఎస్ఎంఇ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా నెల్లూరులో కలసి ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన ఖాజానాయబ్ రసూల్ చిత్రపటాన్ని అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం తమ్మిరెడ్డి శివశంకర్ కార్యకర్తలతో మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో జరిగిన పరిణామాలన్నీ పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలిస్తున్నారని, జనసేన నాయకులు, జన సైనికులు వీర మహిళలు సంయమనం పాటించి అధ్యక్షుల వారి నిర్ణయానికి వేచి ఉండాల్సిందిగా తెలిపారు. తొందరపడి ఎటువంటి స్టేట్‌మెంట్లు ఇవ్వవద్దని తెలిపారు.

గల్లంతైన మృతదేహం వెలికితీత..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు చెరువులో ఆదివారం గల్లంతైన మహేష్ () అనే యువకుడి మృతదేహం సోమవారం లభ్యమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఆదివారం కావడంతో సరదాగా ఈతకు వెళ్లిన మహేష్ నీట మునిగిపోయాడు. తాను చెరువులో ఈదలేకపోతున్నానని రక్షించండి.. అంటూ కేకలు వేస్తూ అభ్యర్థించినా.. సమీపంలో ఎవరూ లేకపోవడంతో మహేష్ నీట మునిగిపోయాడు. దూరం నుంచి గమనించిన కొందరు హుటాహుటిన మహేష్‌ను రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ.. అప్పటికే అతను నీట మునిగిపోయాడు. దాంతో స్థానికులు పోలీసులు, ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలో దిగిన ఫైర్ అధికారులు గజ ఈతగాళ్ళ ద్వారా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ చీకటి పడటంతో గాలింపు చర్యలు సాధ్యం కాదని రేపు ఉదయం కొనసాగిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపి వెనుతిరిగారు. సోమవారం పోలీసులు గజఈతగాళ్లు సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. పట్టణంలో నీటి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నలిశెట్టి మహేష్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సరదాగా చెరువు వద్దకు వెళ్లిన మహేష్ నీట మునిగి మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నేరుగా వినిపిస్తోంది. మహేష్ కుటుంబంలో తీవ్రవిషాదం నెలకొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 520 / 2024

Canara Bank, Erstwhile **Syndicate Bank,** Adityanagar Branch, Nellore City, represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. Yendluri Veera Raghavulu and another - Defendants

Notice

To,
D1. Yendluri Veera Raghavulu, S/o **Veeraswami,** D.No. 25-3-525/2A, Sunnapubatti Street, B.V.Nagar, Nellore-524004, SPSR Nellore District.
D2. Madduluru Alekhya, W/o **Suresh,** D.No. 16-3-600/5, Muthyalapalem, Nellore-524003, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 430 / 2024

Union Bank of India, Gudipallipadu Branch, SPSR Nellore District. Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Nadaru Sivaiah - Defendant

Notice

To,
Nadaru Sivaiah, S/o **Nacharyulu,** Girijanawada, Kothuru, Indukurupeta, T.P.Gudur Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.A.No.30/2025, E.P.No. 63/2022, (Gajuwaka) O.S.No.308/2019

అట్లపద్మ ...Dh.r

వర్సెస్

పుచ్చకట్ల వెంకట వంశీమల్లిఖార్జున, తండ్రి చిన్నయ్య, రెసిడెన్స్ ఆఫ్ డోర్ నెం. 5/10-7సి, ఆనాలవారివీధి, కావలి టౌన్, నెల్లూరు జిల్లా. ... Jd.r

నోటీసు

పైన తెలుపబడిన కోర్టు నందు Dh.r తనకు రావలసిన డిక్రీబాకీ రాబట్టుకొనుటకు నిమిత్తం పై నెంబరు E.P. షెడ్యూలు ఆస్తిని వేలం వేయమని కోరుచూ పై నెంబరు E.P. దాఖలు చేసి ఉన్నారు. సదరు E.P. లో మార్కెట్ విలువ తగ్గించమని E.A. దాఖలు చేసి ఉన్నారు. సదరు E.A.లో Jd.r కు నోటీసుకు గాను తేది 19.11.2025న వాయిదా వేసియున్నారు. కావున పై E.A. నెం.30/2025 నోటీసు విషయమై Jd.r ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు ఎదుట పై తేదీన ఉదయం 10:30 గం॥లకు హాజరై తెలుపుకోలసింది. లేని యెడల ఏక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు
కందనూరు వెంకట కృష్ణయ్య
Dh.r తరపు న్యాయవాది
సెల్ : 9440113977

In The Court of the Principal District Judge : Nellore

E.P. No. 907 / 2022

O.S.No. 161 / 2012

Duggireddy Brahmananda Reddy - Petitioner / D.Hr

Vs

Chintala Padmavathi - Respondent / J.Dr

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే21-11-2025దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

E. P. SCHEDULE

SPSR Nellore District - Gudur Registration District - Muthukur Sub Registration, Mandal, Krishnapatnam Panchayat, Krishnapatnam Village, Sy.No.351/1A, an extent of 120 ankanams of house site, in it 672 Sq.ft of RCC house, 80 Sq.ft of ACC roof, latrine, Bathroom, 275 feets of compound wall bounded by: East : Road to some extent & compound wall of this site adjacent to Chinthala Padmavathi site & House to some extent, South: Compound wall of this site adjacent to the house of Gudali Subba Rama Sarma house & site, West : Compound wall of this site adjacent to the hosue of Komari Papaiah Site. North: Compound wall of this site adjacent to the Sandu Passage.

DHR Value of Rs.25,00,000/-
Field Assistant Value of Rs.55,00,000/-

పోతురాజు వేణుగోపాల్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **9440096135**

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 523 / 2024

Union Bank of India, Erstwhile Corporation Bank, Muthukur Branch, SPSR Nellore District. Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Sri Durga Bavani Sanga Bandham President:
1. Nasina Kalyani (President) and 9 others - Defendants

Notice

To,
D5. Kaithapalli Sailaja, D/o **Sankaraiah,** Diguvenkatareddypalem, GPR Palem, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P.No. 64 / 2025

కారంశెట్టి ఇంద్రజ - పిటిషనర్

-Vs-

కారంశెట్టి సుధాకర్ - రెస్పాండెంట్

To,
కారంశెట్టి సుధాకర్, S/o చెన్నయ్య, S.C. కాలనీ, అత్తింటివారిపాలెం, నేకునాంపురం, వి.వి.పాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో మీరు రెస్పాండెంట్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేకసార్లు వాది నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటిషన్‌ను **తే26-11-2025ది** వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: **26-11-2025**

బి.సాయిశంకర్
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

H.M.O.P.No. 20 / 2024

లగడపాటి దొరసాని - పిటిషనర్

-Vs-

లగడపాటి గిరిబాబు - రెస్పాండెంట్

To,
లగడపాటి గిరిబాబు, S/o కొండల రావు, R/o తూనుగుంట గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

అయ్యా,
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ విడాకులు కోరి నీ మీద పిటిషన్ దాఖలు చేసినందు వలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందువలన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే19-11-2025దిన** వాయిదా వేసియున్నారు. పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై నీ సంజాయిషీని స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కానియెడల నీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా: **19-11-2025**

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనరు తరపు అడ్వకేట్లు
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT AND FAMILY COURT: ONGOLE

E.P.No: 22/2025
in
O.S.No:331/2015

Between:
Ganjam Venkata Siva Prasad ...DHR/Petitioner
And
Sikhakolli Venkata Nagaraju 4 others ...JDR's/Respondents

To
R3) Sikhakolli Swarna Venkata Naga Lakshmi, **D/o** Nagaraju, C/o. Appala Krishna, R/o Viruvuru Post, Podalakuru Mandal, S.P.S.R. Nellore District, A.P.

పైన తెలిపిన Decree Execution పిటీషన్ లో శ్రీకోర్టు వారు మీకు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు జారీ చేయు నిమిత్తము పత్రికా ప్రకటన ద్వారా అనుమతి యిచ్చియున్నారు. కావున, మీరు తేది. 18-11-2025న ఉదయం గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలయును. లేనిచో శ్రీకోర్టు వారు పైపిటీషన్‌ను మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు,
వాయిదా తేది : 18-11-2025

ఇట్లు
సుంకర వెంకట రంగయ్య
AP/155/1988
అడ్వకేటు
గోల్డెన్ టవర్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.